ChimataMusic.com
Patha Patala Parnasala

# ఎదగడానికెందుకురా తొందర.. ఎదర బ్రతుకంతా చిందరవందర

చిత్రం: అందాలరాముడు (1973)

పాడినవారు: రామకృష్ణ

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

ఏడవకు ఏడవకు వెర్రినాగన్నా.. ఏడిస్తే నీ కళ్ళు నీలాలు కారు

జోజో.. జోజో.. జోజో.. జోజో..

ఎదగడానికెందుకురా తొందర.. ఎదర బ్రతుకంతా చిందరవందర

ఎదగడానికెందుకురా తొందర.. ఎదర బ్రతుకంతా చిందరవందర

జోజో.. జోజో.. జోజో.. జోజో..

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

ఎదిగేవో బడిలోను ఎన్నెన్నో చదవాలి

పనికిరాని పాఠాలు బట్టీయం పెట్టాలి

చదవకుంటే పరీక్షలో కాపీలు కొట్టాలి

పట్టుబడితే.. ఫెయిల్ అయితే బిక్కమొహం వెయ్యాలి

కాలేజీ సీట్లు అగచాట్లు రా

అవి కొనడానికి ఉండాలి నోట్లు రా

చదువు పూర్తైతే మొదలౌను పాట్లు రా

అందుకే..

ఎదగడానికెందుకురా తొందర.. ఎదర బ్రతుకంతా చిందరవందర

జోజో.. జోజో.. జోజో.. జోజో..

**చరణం 2:**

ఉద్యోగం వేటలోన ఊరంతా తిరగాలి

అడ్డమైన వాళ్ళకి గుడ్మాణింగ్ కొట్టాలి

ఆమ్యామ్యాలర్పించి హస్తాలు తడపాలి

ఇంటర్వ్యూ అంటూ.. క్యూ అంటూ పొద్దంతా నిలవాలి

పిలుపు రాకుంటే నీ ఆశ వేస్టు రా

మళ్ళా పెట్టాలి ఇంకో దరఖాస్తు రా

ఎండమావి నేకెపుడూ దోస్తు రా

అందుకే..

ఎదగడానికెందుకురా తొందర.. ఎదర బ్రతుకంతా చిందరవందర

జోజో.. జోజో.. జోజో.. జోజో..

**చరణం 3:**

ChimataMusic.com

బియ్యేను చదివి చిన్న బంట్రోతు పనికెళితే.. ఎమ్మేలు అచట ముందు సిద్ధము..

నీవు చెయలేవు వాళ్ళతో యుద్ధము

Patha Patala Parnasala

బతకలేక బడిపంతులు పని నువ్వు చేశేవో.. పదినెల్లదాకా జీతమివ్వరు..

నువ్వు బతికావో చచ్చేవో చూడరు

ఈ సంఘంలో ఎదగడమే దండగ

మంచికాలమొకటి వస్తుంది నిండుగా

అపుడు ఎదగడమే బాలలకు పండగ

అందాకా..

ఎదగడానికెందుకురా తొందర.. ఎదర బ్రతుకంతా చిందరవందర

జోజో.. జోజో.. టాటా.. టాటా.. టాటా.. టాటా.. టాటా.. టాటా..